మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 11.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ǁ సంచిక (Issue): 156 ǁ వెల (Price) రూ.6.50 | దశమి

సోమవారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: దశమి సాయంత్రం 6-47 వరకు. నక్షత్రం: శతభిషం ఉదయం 9-40 వరకు, తదుపరి పూర్వాభాద్ర. వర్జ్యం: పగలు 3-36 నుంచి సాయంత్రం 5-05 వరకు. రాహుకాలం: ఉదయం 7-47 నుంచి ఉదయం 9-10 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: రాత్రి 12-28 నుంచి రాత్రి 1-56 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



సీజేఐగా నేడు సంజీవ్ ఖన్నా ప్రమాణం

వచ్చే ఏడాది మే 13 వరకు బాధ్యతలు › 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# బీసీల గొంతుకోసిన కాంగ్రెస్



సిరిసిల్లలో బతుకమ్మ చీరల ఆర్డర్లు లేక అప్పులపాలై శనివారం ఆత్మహత్య చేసుకున్న నేత దంపతులు బైరి అమర్, స్రవంతి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ముగ్గురు పిల్లల చదువుకు అండగా ఉంటానని భరోసా ఇస్తున్న కేటీఆర్

## 42% కోటా ఇచ్చాకే స్థానిక ఎన్నికలు పెట్టాలి

## బీసీలను మభ్యపెట్టేందుకే కులగణన: కేటీఆర్

- వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ వెన్నుపోటు
- అడ్డగోలు హామీలతోనే అధికారంలోకి రేవంత్
- డిక్లరేషన్లతో బలహీనవర్గాలకు కాంగ్రెస్ మోసం
- పొంగులేటికి బాంబుల శాఖ ఇస్తే మంచిది
- కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల కుంభమేళా
- ప్రభుత్వ వైఫల్యాలపై 29 నుంచి వారోత్సవాలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

వరంగల్, నవంబర్ 10(నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనవర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. చేతి గుర్తు పార్టీకి ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ పార్టీ చేతి వృత్తిదారుల గొంతు కోసిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు సరిగ్గా ఏడాది క్రితం కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు దానిలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. బీసీ వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క కొత్త పథకాన్ని › 2వ పేజీలో

### అవసరమైతే నేతన్నల కోసం రాజీనామా చేస్తా › 2

- నా మీద కోపంతోనే నేతన్నలను ఆదుకోవట్లేదంటే చెప్పండి
- రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న.. చేనేత ఆర్డర్లివ్వాలని డిమాండ్



## ఇంటింటి సర్వే కోతలకేనా?

- ఆస్తి, ఆదాయ వివరాలు స్కీముల్లో కత్తిరింపులకేనా?
- గతంలో లబ్ధి పొందిన పథకాలపైనా సర్వేలో ఆరా › 5
- ఇప్పటికే రైతుబంధు, రుణమాఫీలో ప్రభుత్వం కోతలు
- ఇంటింటి సమగ్ర సర్వేపై ప్రజల్లో అనుమానాల అలజడి
- అందుకే పలుచోట్ల వివరాల వెల్లడికి జనం విముఖత

సర్వేను బహిష్కరించిన ములుగు జిల్లా ఐలాపూర్

సంప్రదాయ, సంచార వృత్తులకు సర్వేలో చోటేది?

సాఫీగా సాగని సర్వే.. గడువు పెంచే అవకాశం!

# పత్తి కొనుగోళ్లు బంద్

## నేటి నుంచి రాష్ట్రమంతా నిలిపివేత.. సీసీఐ, ప్రభుత్వ తీరుతో జిన్నింగ్ మిల్లుల నిర్ణయం

- తక్కువ పత్తి కొనుగోలు చేసేలా సీసీఐ కొర్రీలు
- క్లస్టర్ల వారీగా ఒక మిల్లులో పూర్తయిన తర్వాతే మరో మిల్లు పత్తికి కాంటాలు
- సీసీఐ నిర్ణయంతో రైతుకు రవాణా భారం
- చేతులెత్తేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ

హైదరాబాద్, నవంబర్ 10(నమస్తే తెలంగాణ): పత్తి రైతులపై పిడుగు పడింది. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి › 5వ పేజీలో



## రైతు ఆత్మహత్య



సరైన దిగుబడులు లేక, చేసిన అప్పులు తీర్చలేక.. › 3

ఉరి వేసుకొని బలవన్మరణం

## ధాన్యానికి ధర కోసం ధర్నా

- మద్దతు ధర దక్కకపోవడంపై నిరసన
- మిల్లుల ఎదుట రైతన్నల ఆందోళన › 5
- మిర్యాలగూడ, వేములపల్లిలో ఉద్రిక్తత

*తాను కొనుగోలు చేయక.. మిల్లర్లతో మద్దతు ధరకు కొనిపించలేక ప్రభుత్వం చేతులెత్తేయడంతో ధాన్యం రైతుపై దగాపర్వం కొనసాగుతున్నది. వడ్లకు మద్దతు ధర చెల్లించాలంటూ అధికారులు ఆదేశించినా.. వ్యాపారులెవరూ చెవినపెట్టడం లేదు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ 3 గంటలపాటు రైస్ మిల్లర్లతో సమీక్షించి, మద్దతు ధర ఇవ్వాలని చెప్పి 24 గంటలు గడవకముందే.. వడ్లకు ధర దక్కలేదు. మిర్యాలగూడ, వేములపల్లిలో రైతులు ఆందోళనకు దిగక తప్పలేదు.*



# గ్యారేజీకి గ్యారెంటీలు

## తెలంగాణను మోసగించింది చాలదా? మహారాష్ట్రలోనూ అవే అబద్ధాలా?

## రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం: హరీశ్

- గ్యారెంటీల అమలుపై చర్చకు సిద్ధం
- ఎప్పుడు, ఎక్కడ చర్చిద్దామో చెప్పండి
- వడ్లే కొనరు.. బోనస్ ఇస్తున్నట్టు గప్పాలు
- ఇతర రాష్ట్రాలకు తెలంగాణ డబ్బులు
- పాలన గాలికి వదిలి.. మంత్రుల టూర్లు
- 2 లక్షల జాబ్‌లని మహారాష్ట్రలో అబద్ధం
- 40 లక్షల మందికి రుణమాఫీ అని డబ్బా
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

> *మద్దతు ధరకు వడ్లు కొనక రైతులు తీవ్రంగా నష్టపోతున్నరు. 1900కే అమ్ముకునే దుస్థితి వచ్చింది. అన్ని వడ్లకు ఎంఎస్పీ, బోనస్ ఇస్తున్నమని మహారాష్ట్రకు పోయి రేవంత్ చెప్పిండు. తెలంగాణలో రోడ్ల మీదున్న వరి కుప్పలే ఆయన అసమర్థత పాలనకు సాక్ష్యం.* -హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే తెలంగాణ) : ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగించింది చాలక మహారాష్ట్రలో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాల చిట్టా విప్పారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెడుతున్నారని భగ్గుమన్నారు. వంద › 3వ పేజీలో






## 500 రోజులు నిరీక్షించాల్సిందే!

భారీగా పెరిగిన అమెరికా వీసా వెయిటింగ్ టైమ్

కోల్‌కతాలో 16 నెలలపాటు వేచిచూడాల్సిందే › 8

తర్వాతి స్థానాల్లో చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై

## ఆన్‌లైన్‌లో గ్రూప్-3 హాల్‌టికెట్లు

17, 18 తేదీల్లో పరీక్షలు › 6

ఆలస్యంగా వస్తే నో ఎంట్రీ

# అన్నీ ఉత్త 'పొంగులే'!

## చెల్లుబాటు కాని ప్రకటనలతో నవ్వులపాలవుతున్న మంత్రి

- అమలుకు నోచని పొంగులేటి ప్రకటనలు
- మంత్రి పేల్చిన దీపావళి బాంబులు తుస్
- ఇందిరమ్మ ఇండ్ల ప్రకటనదీ అదే పరిస్థితి
- ధరణి, కొత్త రెవెన్యూ చట్టం పైనా అంతే!
- ఆయన నోటినుంచి ఉత్తుత్తి ప్రకటనలెన్నో
- మంత్రి తీరుపై నవ్వుకుంటున్న ప్రజలు
- పలుచనవుతున్నామని కాంగ్రెస్‌లో చర్చ



హైదరాబాద్, నవంబర్ 10(నమస్తే తెలంగాణ): ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాటలు చెల్లుబాటు కావడం లేదనే చర్చ కాంగ్రెస్‌లో జోరుగా సాగుతున్నది. ఆచరణలోకి రాని ఆయన ప్రకటనలను ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. పొంగులేటి కొన్ని రోజులుగా పలు అంశాలపై కీలక ప్రకటనలు చేయడం, అవి ఆచరణలోకి రాకపోవడం పరిపాటిగా మారింది. దీంతో అసలు అమలుకు సాధ్యంకాని, ఆచరణలోకి రాని ప్రకటనలు ఆయన ఎందుకు చేస్తున్నారు? ఆ తర్వాత ఎందుకు వెనక్కి వెళ్తున్నారు? అవి ఎందుకు అమలు కావడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన చేసిన ప్రకటనలు అమల్లోకి రాకుండా ఎవరైనా కావాలనే అడ్డుకుంటున్నారా? అన్న సందేహాలు కూడా › 6వ పేజీలో

# నిన్న అవార్డులు.. నేడు అప్పులు

- తాజా మాజీ సర్పంచుల బతుకులు అగమ్యగోచరం
- అప్పులు చేసి గ్రామాభివృద్ధికి పనులు.. ఇప్పుడు దివాలా
- పదవీ కాలం పూర్తయినా పత్తాలేని ప్రభుత్వ చెల్లింపులు
- గద్దెనెక్కి ఏడాదికావస్తున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్
- రావాల్సిన బిల్లుల కోసం ఉద్యమిస్తే అరెస్టులు, నిర్బంధాలు



హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే తెలంగాణ): 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులు ఇప్పిస్తామని చెబితే నమ్మాం. మా పదవీ కాలం ముగిసి ఎనిమిది నెలలు దాటింది. అప్పిచ్చిన వారికి ముఖం చూపించలేకపోతున్నం.. సీఎం, మంత్రుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నం.. బతిమిలాడుతున్నం.. దండం పెట్టుకుంటున్నం.. అయినా బిల్లులు రాలేదు..ఇగ గత్యంతరంలేని పరిస్థితుల్లో › 3వ పేజీలో



జనగామలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఏఈవోలు

## డిజిటల్ సర్వే మేం చెయ్యం

- తెగేసిచెప్పిన ఏఈవోల సంఘం అధ్యక్షుడు
- ఇతర రాష్ట్రాల్లో చేపట్టినట్టుగానే ఇక్కడా సర్వే చేపడితేనే సహకరిస్తామని వెల్లడి › 3

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 76 | 110 | 191 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 132 | 218 |

Conditions Apply.

Issued in the interest of consumers